

## ఖేడ్ ప్రాంత అభివృద్ధికి వరాల జల్లు కురిపించు

### సీఎం కు ఎమ్మెల్యే పి సంజీవ్ రెడ్డి విన్నపం

నారాయణఖేడ్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంత అభివ ృద్ధికి వరాల జల్లు కురిపించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని సోమవారం మర్యాద పూర్వకంగ కలిసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విన్నవించారు. నారాయణఖేడ్, మానూర్ మండలంలోని రాయిపల్లి వద్ద సింగూర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నిల్వ ఉంచే కొరకు రాయిపల్లి బ్రిడ్జి నిర్మాణం కొరకు, నారాయణఖేడ్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, వివిధ అభివ ృద్ధి పథకాల కొరకు నిధులు మంజూరు చేయాలనికోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి మేమరండం అందించానన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మీ నియోజకవర్గ అభివ ృద్ధికి కావాల్సిన నిధులను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.



సింగూర్ నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలని, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...సింగర్ ప్రాజెక్ట్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు నీటి విడుదలపై ప్రభుత్వం ఎలాంటి అధికారికంగా ప్రకటన చేయక పోవడంతో అయోమయంలో జిల్లా రైతంగం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సింగూర్ నుండి ఘనపూర్ ఆయకట్టకు నీటిని విడుదల చేయిస్తారా, లేదా క్రాప్ హాలిడే ప్రకటించి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## సింగూర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలపై రైతులకు స్పష్టత ఇవ్వాలి

**లేదా క్రాప్ హాలిడే ప్రకటించి నష్ట పరిహారం చెల్లించాలి.**

**అయోమయంలో ఉన్న రైతాంగం**

**పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.**

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.**

**కలెక్టర్ రాహుల్ రాజ్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేత.**

మెదక్ ( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29 : సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే ఘనపూర్ ఆయకట్ట కింద పంటలు సాగుతాయని, ప్రభుత్వం ఇప్పటికీ సింగూర్ నీల విషయంలో అధికారి కంగా ప్రకటన చేయకపోవడం రైతులను అయోమయానికి గురి చేస్తుందని ప్రభుత్వం మొండి వైఖరి తాగదని ఎదవ చేశారు. సింగూర్ నుండి నీళ్లను హైదరాబాద్ కు తీసుకెళ్ల కుండా రతన్య చర్యలు ఏర్పాటు చేసి,మెదక్ జిల్లాకె సింగ్ నీళ్లు అంకితం చేసింది కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మండిపడ్డారు. వానకాలం నష్టపరిహా రం రైతులకు చెల్లించలేదని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగూర్ నుండి నీటిని విడుదల చేస్తారా లేదా క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తారా అనే విషయమై ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నామని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మాజీ ఎంపీపీలు కొత్తపల్లి కిష్టయ్య,దుర్గయ్య, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,మాజీ కౌన్సిలర్లు విశ్వం, మాయ మల్లేశం చంద్రకళ,సోహెల్, పట్టణ పార్టీ కోకన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, సర్పంచ్ లు సాంబశివరావు, మ్యాకల. సాయిలు,పాపన్నపేట్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు సాయిలు, రాజు, మెడిశెట్టి.శంకర్ బట్టి.ఉదయ్, రామచంద్ర రెడ్డి మోహన్ నాయక్ శ్రీనాథ్ రావు, సంగమేశ్వర్, బద్రి. మల్లేశం,మాజీ సర్పంచ్ లు, మెదక్, హవెలిఘనపూర్, పాపన్న పేట మండల నాయకులు పాల్గొన్నారు.



## పౌర సేవలు పారదర్శకంగా అందాలి

### మీసేవ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడేందుకే తనిఖీలు

మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 29: మెదక్ జిల్లా కేంద్రంలో మీసేవ కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందరేగా దరఖాస్తులు, రికార్డులను పరిశీలించి, ప్రజలకు సేవలు సకాలంలో అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ప్రజల దరఖాస్తుల స్థితిని మరియు సేవల నాణ్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందరేగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పాలన మెరుగు పరచడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటువంటి సందర్శనలు చేపడుతున్నారు. మీసేవ ద్వారా జిల్లా వ్యాప్తంగా 64 కేంద్రాలలో వివిధ పౌర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.




## మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి

### బయలుదేరుతున్న జహీరాబాద్ నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

జహీరాబాద్, డిసెంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్) మాజీ ప్రజా ప్రతినిధులైనటువంటి లిమాజీ సర్పంచుల బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ దిడిగి మాజీ సర్పంచ్ కరుణ్ రాజ్, రాయి పల్లి (డి ) సర్పంచ్ విజయ్ ని సోమవారం తెల్లవారు జామున ఇంటి వద్ద అరెస్ట్ చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ ఎన్నాళ్లే అరెస్టులు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు పోలీసులు పది పదిహేను సార్లు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బధించడం జరిగిందని మాజీ సర్పంచులు గ్రామ ప్రథమ పౌరులుగా కొనసాగి అప్పులు తెచ్చి గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించి వీధి లైట్లు వేయించి ఇలా అనేక కార్యక్రమాలకు గ్రామ పంచాయితీలో నిధులు లేనప్పటికీ సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులను అగౌరవపరుస్తూ పెండింగ్ బిల్లులను చెల్లించడం చేతగాక పోలీసులచే అక్రమ అరెస్టులను చేయించడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం ఆపి పెండింగ్ బిల్లులను చెల్లించడానికి చొరవ చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ప్రజా సేవ కోసం అల్పెరుగని పోరాటం ఖేడ్ ప్రాంత సర్వముఖ అభివృద్ధి కోసం విజ్ఞానవంతులతో మంతనాలు గ్నుపు మచ్చేందర్

**నారాయణఖేడ్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)** ప్రజా సేవ కోసం అల్పెరుగని పోరాటం నిర్వహిస్తూ ఖేడ్ ప్రాంత సర్వముఖ అభివృద్ధి కోసం విజ్ఞానవంతులతో నిత్యం మంతనాలు జరుపుతు అభివృద్ధి కి సలహా సూచనలతో ఓ వెలుగు వెలిగే విధంగా సంకల్పబలంతో గ్నుపు మచ్చేందర్ అడుగులు ముందుకేస్తున్నారు. నాగల్గిద్ద మండలంలోని గూడూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సుప్రీం కోర్టు న్యాయవాది శెట్టి ఉదయ్ సాగర్ ని మర్యాదపూర్వకంగ కలిసి బి ఆర్ ఎస్ నాయకులు జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గ్నుపు మచ్చేందర్ ఘనంగ సన్మానించారు.అనంతరం జిఎంఆర్ ఫౌండేషన్ గ్నుపు మచ్చేందర్ మాట్లాడుతూ..... పేదరిక నిర్మూలనే లక్ష్యంగా దృఢ సంకల్పంతో అభివృద్ధి నా ధ్యేయంగా నారాయణఖేడ్ ప్రాంతం లో పుట్టిన జ్ఞాన సంపన్నులతో నిత్యం చర్చిస్తూ అభివృద్ధిలో నారాయణఖేడ్ ప్రాంతం జీవన జ్యోతి లాగా వెలగాలని నిత్యం తాపీస్తూనే ఉంటానన్నారు.చైర్మన్ వారి తోటి నాయకులను సన్మానించిన న్యాయవాది వారితో పాటుగా కృషా?పూర్ మాజీ ఎంపీటీసీ నర్స అంజయ్య, సాగర,మాజీ సర్పంచ్ క్రిష? రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు రాములు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తా ఆత్మీయ సన్మానంలో సర్పంచ్ కన్నబోయిన గీతా రమేష్



**కొల్చారం (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29 :** నాపై నమ్మకంతో ప్రజలందరూ అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా నని సర్పంచ్ కన్నబోయిన గీతా రమేష్ స్పష్టం చేశారు సోమవారం నాడు మండల పరిధిలోని అంసానిపల్లిలో నూతనంగా గెలిచిన సర్పంచ్ కు ఆత్మీయ సభ సన్మాన కార్యక్రమం మాజీ డి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా మండల అధికారులు ప్రముఖులు హాజరయ్యారు. గ్రామాన్ని స్థానిక శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయ పార్టీలు తప్ప తనకి ఎలాంటి దురుద్దేశం లేదని పేర్కొన్నారు. మాజీ డిసిఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ పదవి అనేది ముళ్ళ కిరీటం లాంటిదని దాని నుండి ముందుకు సాగాలంటే గ్రామ పెద్దల సహకారంతోనే సాధ్యమవు తుందన్నారు. ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, తహసిల్దార్ శ్రీనివాస్ చారి, మాజీ సొసైటీ చైర్మన్ మన్నే రాములు, మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ గొల్ల నారాయణ,మాజీ సర్పంచ్ రాములు, కార్యదర్శి, ఉప సర్పంచ్ మన్నే నాగరాజు, దొర ప్రవీణ్ గౌడ్,బోయిని మధు, దుర్గమని, కర్రె శేకులు, కుమ్మరి సురేందర్,బుమమ్మ, గ్రామ బిఆర్ పార్టీ అధ్యక్షులు సతీష్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నర్సాగౌడ్, శివ రామాగౌడ్, సందీప్, అంబు, వివిధ శాఖల సిబ్బంది ఆశవర్కర్లు ఉన్నారు.

# శభాష్ రోహిత్

**ఎమ్మెల్యే మైనంపల్లిని అభినందించి ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి**

**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29 :** ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎన్నికలకు ముందు నుంచే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా స్థానిక నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనం పల్లి రోహిత్ రావునుసీఎం ఛాంబర్ లో సోమవారం అభినందించింది తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకోవడంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**మెదక్ కోటలో కాంగ్రెస్ జెండా..**



ముఖ్యంగా మెదక్ నియోజకవ ర్గంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ దిశగా సాగింది. నియోజకవర్గ పరిధిలోని అత్యధిక గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ మద్దతుదా రులు సర్పంచులుగా ఎన్నికయ్యా రు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ ను కలిసి, ఆయన పట్టుదలను, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని కొనియాడారు. యువ నాయకత్వం క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయడం వల్లే విజయం సాధ్యమైందని సీఎం ప్రశంసించారు.

**ప్రజా ప్రభుత్వంపై నమ్మకం**

ఈ విజయం కేవలం అభ్యర్థులదే కాదని, రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆరు గ్యారెంటీల అమలు, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ను సమన్వయం చేయడంలో మైనంపల్లి రోహిత్ చూపిన చొరవను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎన్నికలకు ముందు నుంచే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా స్థానిక నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చారు. ప్రత్యర్థి పార్టీల వ్యూహాలను చిత్తు చేస్తూ, యువతను, గ్రామీణ ఓటర్లను కాంగ్రెస్ వైపు తిప్పుకోవడంలో సఫలీకృతమయ్యారు. ముఖ్యమంత్రి అభినందనల నేపథ్యంలో రోహిత్ మాట్లాడుతూ "ఈ విజయం మెదక్ నియోజకవర్గ ప్రజల విజయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానని" పేర్కొన్నారు.

**గ్రామాల్లో పండుగ వాతావరణం**

75 శాతం స్థానాల్లో విజయం సాధించడం తో రాష్ట్రంలోని పల్లెలు కాంగ్రెస్ శ్రేణుల సంబరాలతో హోరెత్తుతున్నాయి. మైనంపల్లి రోహిత్ వంటి యువ నాయకులు పార్టీకి బలాన్ని చేకూర్చడం పట్ల పార్టీ అగ్రనాయక త్వం కూడా సంతోషం వ్యక్తం చేస్తోంది.

# స్వచ్ఛ గ్రామానికి నడుం బిగించిన మల్కాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్

## ముఖ్యఅతిథిగా హాజరైన కూన వేణుగోపాల్

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని సోమవారం స్వఛ్ మల్కాపూర్ కార్యక్రమం గ్రామం లో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూన వేణుగోపాల్ హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ పంచాయతీ పాలకవర్గంతో తో పాటు గ్రామస్తులతో కలిసి స్వఛ్ మల్కాపూర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్డు కిరువైపులున్న చెత్తను తొలగించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా వాడుకునే బాధ్యత ప్రతి పౌరుడి బాధ్యత అని ఉన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. మన ఇల్లు పరిసరాలు ఎలా వాడుకుంటామో గ్రామాన్ని





కూడా అదే రకంగా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే ఉపాధిహామీ పథకంలో మార్పులు

## వట్పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు అశోక్

**అందోలు, డిసెంబర్29, (ప్రజాజ్యోతి):** వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసిందని ఈ విషయంలో కాంగ్రెస్ చేస్తున్న రాద్ధాంతం పస లేనిదని వట్టిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కచ్చర్ల అశోక్ విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పు విషయంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేపట్టిన సందర్భంగా వట్టిపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు అశోక్ సోమవారం ప్రజా జ్యోతితో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని, ఈ విషయంలో ప్రజలు జాగరూకతతో ఉన్నారని అన్నారు. నిరుపేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న లోపాలను అరికడుతూ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సమూల మార్పులు చేసిందని, అందులో భాగంగానే 'వికసిత్ భారత్' లక్ష్యాలను ప్రతిబింబించేలా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రామ్ జి) బిల్లును పార్లమెంట్ డిసెంబర్ 18న ఆమోదించిందని అన్నారు. ఈ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు అర్థం పర్థం లేనివని అన్నారు. శాశ్వత ఆస్తుల స ృష్టి కోసమే ఎంతో లోతుగా ఆలోచించి ఈ బిల్లును మోడీ ప్రభుత్వం రూపొందించిందని వివరించారు. గ్రామీణ కుటుంబాల ఆర్థిక



భద్రతను పటిష్టం చేస్తూ, వార్షిక ఉపాధి హామీని 125 రోజులకు పెంచడం జరిగిందని, ప్రజలకు ఉపయోగకరమైన పనులను మోడీ ప్రభుత్వం నిలిపివేయదని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా మాత్రమే కేవలం పథకం పేరును మాత్రమే మార్చి, పని దినాలు పెంచి, వ్యవసాయ పనులకు అనుబంధంగా ఉపాధి హామీ పని జరిగేలా మార్పులు చేసి, శాశ్వత గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనతో అనుసంధానించారని, సామాన్య ప్రజలకు, నిరుపేదలకు, రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాల వారికి ఎంతో ఉపయోగకరమైన ఈ మార్పును ప్రతి ఒక్కరూ స్వాగతించాలని మీడియా ముఖంగా కోరారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం








## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29 : అక్రమ ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.**

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి , ఇంజనీరింగ్,పోలీస్,ఫారెస్ట్, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా ఇసుక కొనుగోలు నిబంధనలు కచ్చితంగా పాటించాల న్నారు.ప్రభుత్వ నిర్మాణాల కోసం అవసరమైన ఇసుకను సాండ్ బజార్లో నిలవ చేస్తాం అన్నారు.

ఇప్పటికే నర్సాపురంలో సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని, మెదక్ లో తొందరలో ప్రారంభించుకో బోతున్నామని ఎక్కడ కూడా ఇసుక అక్రమ రవాణాకు తావు లేకుండా, యంత్రాలు ఉపయోగించి సాండ్ ను రవాణా చేసిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎక్కడైతే ఇసుక అవసరం ఉంటుందో టీజీఎండిసి ద్వారా ద్వారానే కొనుగోలు చేయాలన్నారు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఒక ఫార్మాట్ అందించడం జరిగిందని, ఇసుక అవసరాలను అందులో పొందుపరిచి అందజేయా లన్నారు .ఇలా చేయడం ద్వారా సాండ్ బజార్లో వారికి అవసరం అవసరానికి తగ్గట్టుగా ఇసుక అందుబాటులో ఉంచుతా మన్నారు, ఇల్లీగల్ మైనింగ్ ఎక్కడ జరగకూడదాని, మైనింగ్ జరుగుతున్నట్లు ఇనార్మేషన్ ఉంటే తెలపండి చట్టాలకు అనుగుణంగా తక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు .ఇల్లీగల్ సాండ్ మైనింగ్ ల ఏరియాలలో సీసీటీవీ ల కెమెరా ల ద్వారా పటిష్ట పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు .వాటిని ఆధారాలుగా చేసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.

ఫారెస్ట్ ల్యాండ్ నుంచి ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం ఉందన్నారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తనిఖీలు నిర్వహించి అటువంటి వారికి చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సాండ్ బజార్ ఆన్లైన్ ద్వారా అందుబాటులో ఉందని తప్పనిసరిగా అవసరాలకు అనుగుణంగా ఉపయో గించుకోవాలన్నారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని ఆ ప్రాంతాలలో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్ఓ భుజంగరావు, ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,ఈడి మైన్స్ సంజయ్ కుమార్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ ఐ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ పోలీస్, పోలీస్,అధికారులు పాల్గొన్నారు.

## సర్ధన రేషన్ డీలర్ వెంకట్ మృతి బాధాకరం

## నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి.

**హవెలిఘనపూర్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29:** మండలం సర్ధన గ్రామ మాజీ సర్పంచ్ కవిత భర్త రేషన్ డీలర్ వెంకట్ (పెన్సిల్ ) ఆదివారం అనారోగ్యంతో మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి సోమవారం సర్ధన గ్రామానికి చేరుకొని వెంకట్ మ ృతదేహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్ భర్త కవితను పరామర్శించి ఓదార్చారు. మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనారోగ్యంతో వెంకట్ మ ృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ వినోద సతీష్,మాజీ వైస్ ఎంపీపీ రాధా కిషన్ యాదవ్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాపు కిషన్,వార్డ్ మెంబర్ రమేష్, హవెలిఘనపూర్ సర్పంచ్ మ్యాకల.సాయిలు,నాయకులు సతీష్ రావు రాజేశ్వర రావు, లక్ష్మణ్, సంతప్ప, భువనేశ్వర్, రంజిత్ యాదవ్, దుర్గేష్,శ్రీనివాస్ చారి తదితరులు ఉన్నారు.

## ఎస్పీని కలిసిన టీఎన్జీవోలు



**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 29 :** జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందినందున సోమవారం ఎస్పీ కార్యాలయంలో మెదక్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు దొంత నరేందర్ మర్యాదపూర్వకంగా వారిని శాలువా పూల మొక్కతో సన్మానించారు. అనంతరం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొద్దిసేపు చర్చించారు. ఆయన వెంట జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి ఎం చంద్రశేఖర్ ఉద్యోగులు సలీం శ్రీకాంత్ ఎస్పీ సిసి రాజేందర్ లు ఉన్నారు.

# మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయతీ పాలకులు





## అధికారులను శాలువాలతో సన్మానించిన మన్నాన్పల్లి పంచాయతీ బృందం.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మన్నాన్పల్లి గ్రామం నూతన పాలకవర్గం మండల అధికారులను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాసిల్దార్ అశోక్, సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి, ఎంపీడీవో సౌమ్య, ఏపీఓ వీరప్ప, సూపర్డెంట్, ఆర్ ఐ రాజు లను మన్నాన్పల్లి గ్రామ సర్పంచ్ రామచందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శివశంకర్, సభ్యులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి అధికారుల సహకారం కావాలని గ్రామ సర్పంచ్ కోరారు. అధికారులు స్పందించి గ్రామ అభివ ృద్ధికి తమ వంతు తప్పకుండా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేశం, నాయకులు బాలయ్య, రామ గౌడ్, రామచందర్, రఫీ, కృష? తదితరులు పాల్గొన్నారు.



## వంట సామాగ్రి పంపిణి

**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 29 :**
మండలంలోని తుక్కాపూర్ లో ఏడవ వార్డు సభ్యురాలుగా గెలిచిన ఆయిలి మమతా శ్రీనివాస్ గెలుపొందారు. కాగా సోమవారం వార్డు పరిధిలోని కుటుంబ సభ్యుల సామూహిక అవసరాల కోసం రూ 25 వేల రూపాయల టెంట్ హౌస్ సామాగ్రిని సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆరే రవీందర్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆయిలి మల్లేశం, గ్రామస్తులు టేక్మాల్ మల్లప్ప,సిద్దప్ప, బ్యాగరి గోపాల్, ఎలుక చంద్రం, శేఖర్,శేఖయ్య, దానయ్య, మహిళలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మనూర్ మండలంలో వివిధ పాఠశాలల ఆకస్మిక ఇన్స్పెక్షన్ అధికారుల తనిఖీ



**నారాయణఖేడ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రాథమిక పాఠశాల డోవర్ తండా మరియు తిమ్మాపూర్ పాఠశాలలో ఈ రోజు జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు, యం,డి వాహబోదీన్, నిమ్మల కిష్టయ్య, పైన పేర్కొన్న పాఠశాలలకు అకస్మాత్తుగా వెళ్లి రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. పాఠశాలలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు, ఎఫ్, ఎల్, ఎన్. సి. సి. ఇ. పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్న భోజన%శీ%, టాయిలెట్స్, పాఠశాల అభివ ృద్ధి, విద్యార్థుల ప్రగతి నమోదు రికార్డులను, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, తరగతి టీ,ఎల్,యం లకు సంబంధించిన రికార్డులను క్షుణ?ంగా తనిఖీ చేయడం జరిగింది. తిమ్మా పూర్ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్, తెలుగు, గణితం లో ప్రతిభ కనబరిచారని జిల్లా అధికారులు సంత ృప్తి వ్యక్తపరిచారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా ఇన్స్పెక్షన్ టీం అధికారులు తాగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

# పోలీస్ వృత్తిలో సగజీతం నిరుపేదలకు మృత్యుతో పోరాడుతూ అవయవదానం






## ఉదయ్ హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ పోలీస్ నరేందర్

**నారాయణఖేడ్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి )** వ ృత్తిరీత్యా డిసెంబర్ 28 రాత్రి 10 గంటలకు సిద్ధిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్ కు బైక్ పై వెళుతుండగా సడన్ గా శునకం ను ఢీకొనడంతో తలకు బలమైన గాయం అవడంతో తీవ్ర రక్తస్రావం అయి కోమల్లోకి వెళ్లిపోవడంతో హుటాహుటిన హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో వ ృత్తులతో పోరాడుతు బ్రెయిన్ డెడ్ కావడంతో కుటుంబ సభ్యులు పోలీస్ నరేందర్ అవయవాలు దానం చేశారు. ఆయన అంత్యక్రియలు సిద్దిపేటలో రేపు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంతానికి విడదీయరాని బంధం ఆయనకే సొంతం ఈ ప్రాంతం లో ఉద్యోగం చేస్తూనే ఉదయ్ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆర్థిక సహాయం చేస్తూనే ఉన్నారు. లిఅవయవ దానం లి లీవర్, హార్ట్, లంగ్స్, కిడ్నీస్, పంక్రీస్, ఇంట్రస్టీన్లి నారాయణఖేడ్ ప్రాంతంలో అనేక మంది విద్యార్థులకు, నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు, నిరుపేద వధూవరులకు పెళ్లి ఖర్చులు, పేద కుటుంబాలకు ఆసుపత్రి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం వివిధ రకాల ఆర్థిక సాయం పౌండేషన్ ద్వారా సహాయాలు చేస్తూ యువతని లీడర్లుగా తయారు చేసిన పోలీస్ నరేందర్ ఇక లేరన్న, రాలేదన్న బాధతో లో లోన బాధపడుతూ దుఃఖ సముద్రంలో మునిగిపోతున్నారు. బ్రతికి ఉన్న రోజులు ప్రజల క్షేమం కోసం పరితపిస్తూ, వ ృత్తి రీత్యా గవర్నమెంట్ రక్షక బాటసారధిగా విధులు నిర్వహిస్తూ తనకు వచ్చే వేతనం నుండి సగ భాగం ఉదయ్ పౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు చేసిన మహోన్నత వ్యక్తి భౌతికంగా మనకు లేడు అని ప్రజల బాధ వర?నదితం. ఆయన లేని లోటు పేదలకు తీరని దుఃఖ మయమైందని నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# అంగన్వాడి కేంద్రం లో అన్నప్రాసన,అక్షరాభ్యాసం కార్యక్రమం.






## కార్యక్రమానికి హాజరైన పంచాయతీ పాలకవర్గం

**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామం లో సోమవారం గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం అంగన్వాడి కేంద్రం లో కార్యక్రమాలు నిర్వహించిన్నారు. ఈ సందరరేగా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తల్లులకు సరైన పోషణ పోషకాహారం గురించి తగు సలహాలు సూచనలు వారికి తెలిపారు. పిల్లలకు ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని తల్లులకు చెప్పడం జరిగిందాని వారు అన్నారు. ప్రతినెల అంగన్వాడి కేంద్రానికి పిల్లలను తీసుకొని వచ్చి పిల్లల బరువులను ఎత్తులను చూపించుకోవాలని వారికి వివరించి చెప్పడం జరిగిందాని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ఉప సర్పంచ్ ప్రియాంక, అంగన్వాడీ టీచర్లు, డ్వాక్రా మహిళలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# పట్టుదలే గెలిపించింది

### ఒక వైపు ఉద్యోగ బాధ్యత గెలవాలన్న తపన
### పోలీస్ శాఖలో వన్నెతెచ్చిన కలెక్టర్ గన్ మెన్ ప్రభాకర్

మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29 : జిల్లా లోని పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రభాకర్ గౌడ్ కలెక్టర్ (గన్ మెన్ ) అంగరక్షకుడు గా విధులు నిర్వహిస్తూనే పట్టుదల అంకుటిత దీక్షతో కరీంనగర్ స్టేడియం లో జరిగిన 11 వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో 800 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాన్ని సాధించి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు.

ప్రభాకర్ గౌడ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శాలువాతో సత్కరించారు ,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు క్రమశిక్షణ ఒకవైపు, ఏదో సాధించాలనే తపన మరొకవైపు అతని విజయం వైపు నడిపించా యని ఇదే స్ఫూర్తి భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.మరెన్నో పథకాలు సాధించి జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. పలువురు ఉద్యోగులు శుభాకాక్షంలు తెలిపారు.

### మరమ్మత్తులు దృశ్య పంట సాగుకు సింగూర్ జలాలు అందించలేము
### ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు



**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 29 :**
సింగూరు పాజెక్టు యొక్క మరమ్మత్తుల ద ృశ్య ఘనపూర్ ఆనకట్టు (వనదుర్గ ప్రాజెక్టు) రబీ 2025-26 ఆయకట్టుకు సంభందించి సాగునీరు విడుదల చేయబడదని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వనదుర్గ ప్రాజెక్టు పరిదిలో గల కుల్చారం, మెదక్, హవేళీ ఘనపూర్ మరియు పాపన్నపేట్ మండలాలలోని ఆయకట్టు పరిధిలో గల రైతులు గమనించి సహకరించాలని ఈ ఈ శ్రీనివాస్ రావు కోరారు.

### సిర్గాపూర్ పాఠశాలలో మోడల్ గ్రంథాలయం ప్రారంభం: శ్రీనివాస్ రావ్




**సిర్గాపూర్ డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మోడల్ గ్రంథాలయాన్ని సర్పంచ్ శ్రీనివాస్ రావు, రూమ్ టూ రీడ్ లీటరసిని సోమవారం ప్రారంభించారు. ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన టేబుల్స్, కార్పేట్, పుస్తకాలు ప్రత్యేక ఆకర్షనియంగా నిలిచాయని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనివాస్ రావ్, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్, వార్డు మెంబర్లను శ్రీవేద, జై వివేకానంద, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శాలువాత సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్, అఖిల్, గ్రామపెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిచి.. గ్రామస్తుల భద్రతవైపే తొలి అడుగులు

### -గ్రామంలో పనులు ప్రారంభించిన నూతన సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్

**అందోలు, డిసెంబర్29, (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో అభివ ృద్దే అస్త్రంగా ప్రచారం చేసి రాజకీయాలతో సంబంధం లేని ఓ యువకుడు ఆ గ్రామంలో భారీ మెజారిటీతో సర్పంచ్ గా గెలుపొందాడు. ఎన్నికల సందర్భంగా తాను చెప్పిన మాటకు కట్టుబడుతూ గ్రామ అభివ ృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు కదులుతున్నాడు. అందోలు మండలం నేరడిగుంట-మక్తగూడెం గ్రామపంచాయతీకి నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఒగ్గు సాయి కిరణ్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికే తన మొదటి ప్రాధాన్యతను ఇస్తూ సోమవారం గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్ సాయికిరణ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామంలోనికి రాకపోకలు సాగించడానికి, గ్రామాన్ని జాతీయ రహదారితో కలుపుతున్న రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు ఏపుగా పెరిగి దూరం నుంచి వచ్చే వాహనాలు కనబడక వాహనదారులు



ఇబ్బందులు పడుతున్నారు. మూల మలుపుల వద్ద పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి. ప్రజల ఇబ్బందులు తొలగించడమే తన కర్తవ్యంగా గ్రామస్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను సోమవారం జెసిబి సహాయంతో తొలగించారు. ఈ ముళ్ళ పొదల తొలగింపు పనులకు సుమారు 30 వేల ఖర్చు అవుతుందని, ఈ పనులను తన సొంత నిధులతోనే చేస్తున్నట్లు సాయికిరణ్ తెలిపారు. సాయికిరణ్ సర్పంచ్ గా ఎన్నికైన తరువాత గ్రామంలో జరుగుతున్న మొదటి పని కావడంతో సాయి కిరణ్ అభిమానులు, గ్రామస్తులు స్వఛరేదంగా తరలివచ్చి ముళ్ళ పొదలు తొలగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు మిద్దెల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ కోదండఈశ్వర్, వార్డు మెంబర్లు, ఎక్స్ ఎంపిటీసి సంగమేశ్వర్, బిఆర్ఎస్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కమలాద్రి,ఎస్సై మధుకర్ రెడ్డికి ఘన సన్మానం నూతన సర్పంచ్ ప్రవీణ్ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 29**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చెంది గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గ్రైనిబైటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కమలాద్రి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి చాంబర్‌లో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ,చెంది గ్రామపంచాయతీ అభివ ృద్ధికి,గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారుల పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామపంచాయతీ అభివ ృద్ధి కోసం తాను, వార్డు సభ్యులతో కలిసి ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామపంచాయతీ



పరిధిలోని రైతులు,స్థానిక ప్రజలకు రెవెన్యూ పరంగా సంపూర? సహకారం అందించాలని తహసిల్దార్‌ను విజ్ఞప్తి చేశారు.అనంతరం యువకుడైన గ్రైనిబైటి ప్రవీణ్ గౌడ్ చెంది గ్రామపంచాయతీ సర్పంచ్‌గా విజయం సాధించడంపై తహసిల్దార్ కమలాద్రి,ఎస్సై మధుకర్ రెడ్డి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింగ్ ఆంజనేయులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి గారి అంజిరెడ్డి, వార్డు సభ్యులు సంధిల శ్రీనివాస్ గౌడ్, బండారి గారి వెన్నెల,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సికింద్లాపూర్ దేవస్థానంలో లడ్డు పులిహోర,కొబ్బరికాయల వేలంపాట

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 29 మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు త్వరలో జరగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి ఆధ్వర్యంలో జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా విక్రయించే లడ్డు,పులిహోర,కొబ్బరికాయల వేలంపాట కార్యక్రమాన్ని సోమవారం దేవస్థానం ఆవరణలో నిర్వహించారు. ఈ వేలంపాటలో సికింద్లాపూర్ గ్రామానికి చెందిన సిహెచ్ చంద్ర గౌడ్ రూ.2 లక్షల 21 వేలకు కొబ్బరికాయల టెండర్‌ను దక్కించుకోగా,లడ్డు%-%పులిహోర టెండర్‌ను సిహెచ్ వెంకటేష్ గౌడ్ రూ.2 లక్షల 61 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వేలంపాట ద్వారా దేవస్థానానికి అధిక ఆదాయం లభించిందని దేవస్థానం పాలకమండలి సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శశిధర్,సిద్దిపేట శబరేశ్వర దేవస్థానం కార్య నిర్వాహణాధికారి రవికుమార్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ రెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయ చారి,చంద్ర గౌడ్,సత్తయ్య, నర్సారెడ్డి,నరేష్, రాజశేఖర్,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రావుస్ గ్రూప్ 5వ వింటర్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం







**మేజర్ డి. జయసుధ క్రీడా జ్యోతి ప్రజ్వలనం విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లువ**

కొండాపూర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జోన్‌లోని ఎనిమిది పాఠశాలలతో కూడిన రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “5వ వింటర్ స్పోర్ట్స్ మీట్” సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ క్రీడా మహోత్సవం డిసెంబర్ 29 నుండి 31 వరకు విద్యార్థులకు క్రీడా ఉత్సాహాన్ని నింపనుంది.

**మేజర్ జయసుధ చేత జ్యోతి ప్రజ్వలనం**

ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మేజర్ డి. జయసుధ గారు క్రీడా జ్యోతిని ప్రజ్వలనం చేసి పోటీలను ప్రారంభించారు. గౌరవ అతిథిగా భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన పర్వతారోహకురాలు జాహ్నవి శ్రీ పెరంబుదూర్, రావుస్ గ్రూప్ సీఈఓ నిధిన్ రావు పోలసాని, వివిధ శాఖల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

**మార్చ్ పాస్ట్ -జెండాల ఆవిష్కరణతో ఆకట్టుకున్న వేడుక**

ఎనిమిది బృందాల గౌరవ వందనం (మార్చ్ పాస్ట్)తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం సీఈఓ నిధిన్ రావు పోలసాని జాతీయ జెండాను, ముఖ్య అతిథి ఒలింపిక్ జెండాను, గౌరవ అతిథి క్రీడా జెండాను ఆవిష్కరించారు. టార్చ్ బేరింగ్ వేడుక, ఒలింపిక్ టార్చ్ ప్రజ్వలనం కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు మేజర్ జయసుధ సందేశం ఈ సందర్భంగా మేజర్ డి. జయసుధ మాట్లాడుతూ, అనేక కష్టాలు, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి తాను ఏడు సార్లు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణిగా ఎదిగిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.“ధైర్యం కలలు పట్టుదల (%ఋతీవ, ణతీముఎ ఓ ణవేవతీఎఱఅవఎ%)” అనే మంత్రంతో లక్ష్యంపై దృష్టి సారిస్తే ఏదైనా సాధ్యమేనని సూచించారు. జాహ్నవి మాటలు యువతకు ప్రేరణ గౌరవ అతిథి జాహ్నవి శ్రీ పెరంబుదూర్ మాట్లాడుతూ, కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధన ఉంటే అసాధ్యాలను కూడా సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. మూడు రోజుల పాటు క్రీడా పోటీలు ఈ వింటర్ స్పోర్ట్స్ మీట్‌లో సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలబాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ముఖ్య అతిథుల విశేషాలు**

మేజర్ డి. జయసుధ: భారత సాయుధ దళాల్లో మేజర్‌గా సేవలందించడంతో పాటు సామాజిక కార్యకర్త. సేవా రత్న అవార్డు, తెలంగాణ ఎక్సలెన్స్ అవార్డు, సమ్మాన్ అవార్డు-2023 గ్రహీత. జాహ్నవి శ్రీ పెరంబుదూర్: 13 సంవత్సరాల 8 నెలల వయస్సులో మౌంట్ ఎల్బ్రస్, రుమియా శిఖరాలను అధిరోహించిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలు. మౌంట్ కిలిమంజారో అధిరోహించిన భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన ఆసియా బాలికగా గుర్తింపు.

# టీజీఎంఎస్ జూనియర్ కళాశాల విద్యార్థుల పరీక్ష సెంటర్ ప్రయాణ “వెతలు”

**-45 కి. మీ దూరంలో పరీక్ష సెంటర్**
**-గతుకుల రోడ్డు ప్రయాణానికి 4గంటలు**
**-పరీక్షలకు ఆలస్యం అయితే అంతే సంగతి**
**-గత 10 సం.లుగా విద్యార్థుల సమస్యలు పట్టించుకోని అధికారులు-మంత్రి గారూ.. మా మొర ఆలకించరూ అంటూ విద్యార్థుల ఆవేదన**
**-పరీక్ష సెంటర్ మార్చాలంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన**

అందోలు, డిసెంబర్29, (ప్రజాజ్యోతి): విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే సదుద్దేశంతో ఏర్పాటుచేసిన టీజీఎంఎస్ జూనియర్ కళాశాల ఆ ప్రాంత విద్యార్థులకు చదువును దగ్గర చేసినా సర్టిఫికెట్ పొందాలంటే రాయాల్సిన బోర్డు పరీక్ష సెంటర్ ను మాత్రం దగ్గర చేయలేకపోయింది. అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలం పోతులబోగుడ లో ఏర్పాటుచేసిన టీజీఎంఎస్ జూనియర్ కళాశాల విద్యార్థుల పరీక్ష సెంటర్ ప్రయాణ వెతలు వర?ణాతీతం. గత పది సంవత్సరాలుగా జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు పరీక్షల సమయం ఆసన్నమవుతుందంటేనే ఎగ్జామ్స్ సెంటర్ కు చేరుకోవడానికి చేయాల్సిన





సాహసోపేత ప్రయాణం గుర్తు చేసుకుంటూ భయం భయంగా పరీక్షలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. హద్దునూరలో జరిగే బోర్డు పరీక్షల సెంటర్ కు సమయానికి చేరుకోవాలంటే వాహనాల రాకపోకలు సరిగా ఉండవు. రోడ్డు అధ్వాన్నంగా ఉంటుంది. మోకాలు లోతు గుంతలతో 45 కిలోమీటర్ల గతుకుల రోడ్డులో గంటల తరబడి ప్రయాణం చేయాలి. ఏ కారణం చేతనైనా ఐదు నిమిషాల కంటే ఆలస్యం అయితే పరీక్షకు అనుమతించరు. గత పది సంవత్సరాలుగా తమ సమస్యలను అధికారులకు ఏకరువు పెడుతూ పోతులబోగుడ టీజీఎంఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులు, విద్యార్థి అనుబంధ సంఘాల నాయకులు ప్రభుత్వానికి అధికారుల ద్వారా వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయింది. విద్యార్థుల చదువుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే మంత్రిగారైన తమ మొర ఆలకించేనా.? అంటూ విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ సోమవారం డిప్యూటీ తాసిల్దారు చంద్రశేఖర్ కు ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

**సెంటర్ మార్చాలంటూ ఏబీవీపీ నాయకుల నిరసన:**

పోతులబోగుడ టీజీఎంఎస్ జూనియర్ కళాశాల విద్యార్థుల బోర్డు పరీక్షల సెంటర్ ను మార్చాలంటూ ఏబీవీపీ నాయకులు మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్ సాయి కృష? మాట్లాడుతూ.. తమ ప్రాంత విద్యార్థులకు పరీక్ష సెంటర్ విషయంలో కొంతకాలంగా అసౌకర్యం నెలకొని ఉందని, ఇదే విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం దక్కలేదన్నారు. తమ ప్రాంత విద్యార్థులు పరీక్ష సెంటర్ కు చేరుకోవాలంటే 45 కిలోమీటర్ల గతుకుల రోడ్డులో నాలుగు గంటల ప్రయాణం చేయాల్సి వస్తుందని రవాణా సౌకర్యం సరిగా లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఈ సమస్యపై మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సెల్ఫ్ సెంటర్ కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఉదయం ఐదు గంటలకే ఇంటి నుంచి బయలుదేరినా ఎగ్జామ్ సెంటర్ కి ఆన్ టైంలో చేరుకోలేని పరిస్థితి ఉందని వాపోయారు. రోడ్డు బాగాలేని కారణంగా గత సంవత్సరంలో పరీక్ష రాయడానికి వెళుతున్న మహిళా విద్యార్థికి ఆక్సిడెంట్ జరిగి చెయ్యి ఫ్రాక్చర్ అయ్యి ఎగ్జామ్స్ రాయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వట్టిపల్లి మండల పరిసర ప్రాంతాల విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పోతులబోగుడ టిజిఎంఎస్ జూనియర్ కళాశాల కు సెల్ఫ్ సెంటర్ మంజూరు చేయాలని, లేనిపక్షంలో పరీక్ష సెంటర్ ను హద్దునూర నుండి జోగిపేటకు మార్చాలని డిమాండ్ చేశారు. మంత్రి గారు ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపించి విద్యార్థుల సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సంగారెడ్డి జిల్లా హాస్టల్ కన్వీనర్ సాయి కృష?, సంగమేశ్వర, గోపాలకృష?, కార్తీక్, ముక్తానంద్, శ్రీనివాస్, సత్యనారాయణ, కిషోర్ పాల్గొన్నారు.

